‘నేను బాగా ఆలోచిస్తాను. ఎప్పుడూ సరైన నిర్ణయాలే తీసుకుంటాను’
అని మీకు మీరు ఎప్పుడైనా సర్టిఫికెట్ ఇచ్చుకున్నారా?
‘ఈ విషయాలన్నీ నాకు కొట్టినపిండి. కొత్తగా తెలుసుకోవడానికి ఏమీ లేదు’
అనే నిర్ధారణకు వచ్చేశారా?
‘ఒకసారి కమిట్ అయ్యానంటే నా మాట నేనే వినను’
అంటూ పండుగాడిలా ఫోజు కొట్టేస్తున్నారా?

కవర్ స్టోరీ



# ఆలోచన to పునరాలోచన

మీ మాటల్లో తప్పొప్పులను ఎవరైనా బయటపెట్టినప్పుడు, అవతలివాళ్ల మీద తిరగబడుతున్నారా?
మిమ్మల్ని మీరు సమర్థించుకోడానికి దూకుడుగా సిద్ధమవుతున్నారా?
మనకు ఇప్పటికే బాగా తెలిసిన అనేక విషయాలను.. పునరాలోచించుకోవాలని, మన నమ్మకాలను పునః పరిశీలించుకోవాలని సామాజిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వినయం, కుతూహలంతోనే నిరంతర విద్యార్థులం అవుతాం. ఆ స్థానాన్ని అహంకారం ఆక్రమిస్తే ఫలితాలు దారుణంగా ఉంటాయని హితబోధ చేస్తున్నారు. కాబట్టి, పునరాలోచన గురించి ఒకసారి ఆలోచించండి.

... డాక్టర్ పార్థసారథి చిరువోలు